క్లుప్తంగా

విద్యార్థులకు క్రీడాపరికరాల పంపిణీ



విద్యార్థులకు క్రీడాపరికరాలను అందజేస్తున్న జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి

జూపాడుబంగ్లా: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం పారుమంచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శాప్ చైర్మన్ సిద్దార్థరెడ్డి మంజూరు చేయించిన క్రీడాపరికరాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నీలమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు హేమశేఖర్ రెడ్డి, తరుణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీకి నీటిని విడుదల చేయాలి

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని కేసీ కాలువకు హంద్రీనీవా, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాల నుంచి నీటిని విడుదల చేయాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురామ్మూర్తి కోరారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ మండలంలోని కేసీ కెనాల్ సమీప రైతులు ఆరుతడి పంటలు సాగు చేశారని, నీరు రాకపోవడంతో పంటలు ఎండిపోయి నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, మౌలాలి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: కేసీ కెనాల్‌కు సాగునీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు సంఘం నాయకులు నరసింహులు కోరారు. సోమవారం పట్టణంలోని పటేల్ సెంటర్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కేసీ కెనాల్‌కు నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రమేష్, మౌలాలి, వెంకటరమణ, బాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలకు ఎంపిక

వెలుగోడు: మండలంలో 10 ఎరువుల దుకాణాలు మొదటి దశలో ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా ఎంపికయ్యాయని ఏఈ పవన్ కుమార్ తెలిపారు. ఎంపికైన దుకాణాలను సోమవారం పరిశీలించారు. వీటిని ఆర్బీకేల తరహాలో అభివృద్ధి చేస్తానన్నారు. వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్పుత్, రామకృష్ణ పాల్గొన్నారు

రేపు ఇళ్లపట్టాల పంపిణీ

ఆత్మకూరు: కల్వకుర్తి - నంద్యాల హైవే రహదారిలో పట్టణంలోని ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి తిరిగి ఈ నెల 16న నూతన ఇంటి పట్టాలను పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందించడం జరుగుతుందన్నారు.

చిన్నారులకు బంగారు పతకాలు



విద్యార్థులకు పతకాలు అందజేస్తున్న దర్శిని కళై కోడమ్ సంస్థ ప్రతినిధులు

నందికొట్కూరు: జాతీయస్థాయి బాలల చిత్రలేఖన పోటీల్లో ఎంపికైన విద్యార్థులకు సోమవారం తమిళనాడు దర్శిని కళై కోడమ్ సంస్థ బంగారు పతకాలు అందించినట్లు ఆర్ట్స్ దేశెట్టి శ్రీనివాసులు తెలిపారు. సెయింట్ మేరీస్ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు అభిజిత, వేదశ్రీ, జెడ్పీ హైస్కూల్ (కోటా) హేమలతకు గోల్డ్ మెడల్స్ అందజేయడం జరిగిందన్నారు. తనకు బెస్ట్ ఆర్ట్ టీచర్ అవార్డు ఇచ్చారని చెప్పారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

కొత్తపల్లి: గ్రామాల్లో ఉన్న ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని మండల వినియోగదారు ల రక్షణ మండలి అధ్యక్షులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు జంబులయ్య అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద గుమ్మడాపురం ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులతో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది ధనలక్ష్మి, మల్లేశ్వరి బాయ్, మహిళ పోలీస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబైన కార్యాలయాలు

నందికొట్కూరు రూరల్/పాములపాడు : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మంగళవారం నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబయ్యాయి. రంగురంగుల పేపర్లు అతికిస్తే, తోరణాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులచే దేశభక్తి గేయాలకు రిహార్సల్స్ నిర్వహించి పలు క్రీడాపోటీలను నిర్వహించారు.

ఉపఎన్నికల్లోనూ ఏకగ్రీవాల హోరు

- మిడుతూరులో మూడు వార్డులు, ఆత్మకూరులో రెండు, జూపాడుబంగ్లాలో ఒకటి ఏకగ్రీవం
- కొత్తపల్లిలో తప్పని పోటీ

మిడుతూరు: గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల స్థానాల ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయగా నామినేషన్ల ప్రక్రియ సోమవారం నామినేషన్ల ఉపసంహరణతో ముగిసింది. కాగా పలు వార్డు స్థానాల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని వీపనగండ్ల, జలకనూరు, మిడుతూరు , అలగనూరు, పైపాలెం గ్రామాల్లోని వార్డు ఉప ఎన్నికలలో మూడు గ్రామాలు (మిడుతూరు, జలకనూరు, వీపనగండ్ల) ఏకగ్రీవమైనట్లు , పైపాలెం, అలగనూరు గ్రామాల్లోని వార్డులకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఎంపీడీఓ జీఎస్ఎస్ రెడ్డి సోమవారం తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వీపనగండ్ల 3వ వార్డు కె. స్వామన్న, జలకనూరు 8వ వార్డుకు ఎస్ కుమారి, మిడుతూరు 13వ వార్డుకు బోయ భాగ్యమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అలగనూరులోని 10వ వార్డుకు తాటిపాటి సుదాకర్, పోలపల్లి శేషమ్మల మధ్య పోటీ, పైపాలెం గ్రామంలో 5 వ వార్డుకు పిక్కిలి లక్ష్మీదేవి, బి.బాల సుబ్బన్నలకు మధ్య పోటీ నెలకొందని తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో (అలగనూరు, పైపాలెం) వార్డు ఎన్నికలు ఈనెల 19న జరుగుతాయని వెల్లడించారు.



జూపాడుబంగ్లా 7వ వార్డుకు ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్యలక్ష్మికి డిక్లరేషన అందజేస్తున్న అధికారులు

జూపాడుబంగ్లా వార్డు ఏకగ్రీవం.. తర్తూరులో పోటీ

జూపాడుబంగ్లా: ఉప ఎన్నికల్లో భాగంగా జూపాడు బంగ్లా ఏడోవార్డు ఎన్నిక ఏకగ్రీవమైందని, తర్తూరు వార్డులో పోటీ నెలకొన్నట్లు ఆర్‌ఓ లు శ్రీనివాసులు, నాగేంద్ర తెలిపారు. సోమవారం నామినేషన్ల విత్‌డ్రా అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జూపాడుబంగ్లా 7వార్డుకు ముగ్గురు నామినేషన్ వేయగా అందులో ఇద్దరు విత్ డ్రా చేసుకున్నారు. మోతెరాజ్యలక్ష్మి నామినేషన్ మిగలగా ఆమెను 7వార్డు సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. తర్తూరు 2వార్డుకు నలుగురు నామినేషన్లు వేయగా వారిలో ఇద్దరు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బోయనాగేంద్ర, షేక్‌నూరల్లాల నామినేషన్లు మిగిలాయి. వీరి మధ్య పోటీ అనివార్యం కావడంతో ఆర్‌ఓ నాగేంద్ర బోయనాగేంద్రకు కుక్కర్ గుర్తును, షేక్‌నూరుల్లాకు గొను



ఎన్నికల అధికారి నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న కరివేన అభ్యర్థి సంపత్

గుర్తును కేటాయించారు. ఈనెల 19న తర్తూరు 2వార్డుకు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

కొత్తపల్లి 10వ వార్డు ఎన్నికల బరిలో ఇద్దరు

కొత్తపల్లి: కొత్తపల్లి గ్రామంలో 10 వార్డుకు ఎన్నికల బరిలో ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ స్టేజ్-1 అధికారి కె.మహేష్ సోమవారం తెలిపారు. ఈ వార్డుకు 4 సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. వారిలో తప్పట నాగమ్మ, గోద శివమ్మలు బరిలో నిలిచారు. తాహిరాబీ, నూనే ఈశ్వరమ్మలు నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు వివరించారు. బరిలో నిలిచిన టి.నాగమ్మకు గొను, గోద శివమ్మకు ప్రెజర్ కుక్కర్ గుర్తులను కేటాయించినట్లు వెల్లడించారు.

రెండు నామినేషన్ల ఉపసంహరణ

పగిద్యాల: స్థానిక 9వ వార్డు మెంబర్ ఉప ఎన్నిక కోసం నమోదైన నాలుగు నామినేషన్‌లలో రెండు నామినేషన్‌లను అభ్యర్థులు ఉపసంహరించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మండల ఎంఈఓ సుభాన్ తెలిపారు. సోమవారం స్థానిక గ్రామ సచివాలయం వద్ద పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించారు. గుండెపోగు సాంబ, కాటేపోగు విద్యాసాగర్, మీనుగ బాబు, గుండెపోగు చిన్న ఈశ్వరయ్యలు వార్డు సభ్యుని ఎన్నికకు నామినేషన్‌లు వేశారన్నారు. అయితే కాటేపోగు విద్యాసాగర్, గుండెపోగు చిన్న ఈశ్వయ్యల ఉపసంహరించుకోగా పోటీ అనివార్యమైందన్నారు. గుండెపోగు సాంబ, మీనుగ బాబుల మధ్య పోటీ నెలకొనగా ఈనెల 19న పోలింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఏకగ్రీవంగా వార్డు సభ్యుల ఎన్నిక

ఆత్మకూరు: మండలంలోని కరివేన, ముష్టపల్లి గ్రామాల్లో ఖాళీగా ఉన్న వార్డు సభ్యుల ఎన్నికలకు నామినేషన్ల విత్‌డ్రాల అనంతరం వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీఓ మోహన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కరివేన గ్రామంలో ఖాళీగా ఉన్న వార్డుకు ఎనిమిది మంది నామినేషన్లు వేశారని, ఇందులో ఏడు మంది విత్‌డ్రా చేసుకోవడంతో కేవలం బరిలో మిగిలిన సంపత్ అనే అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ముష్టపల్లి గ్రామంలో రెండు నామినేషన్లకు గాను ఒకటి విత్‌డ్రా కావడంతో బరిలో మిగిలిన ఒకే నామినేషన్ అభ్యర్థి రాజేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు.

ప్రొద్దుటూరుకు తరలి వెళ్లిన మహానందీశ్వరుడు



పల్లకీలో వెళ్తున్న మహానందీశ్వరుడు

మహానంది: శ్రీ గంగా, శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లు సోమవారం ప్రొద్దుటూరుకు తరలివెళ్లారు. లోక కల్యాణం కోసం ప్రొద్దుటూరులోని అమ్మవారిశాలలో కల్యాణోత్సవం నిర్వహించానున్నారు. ట్రస్టుబోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మకర్తల ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు స్వామి,అమ్మవార్లను విశేషంగా అలంకరించి పూజల అనంతరం ప్రత్యేక రథంలో కొలువు చేసి ప్రొద్దుటూరుకు పయనమయ్యారు.

మహానందీశ్వరుడికి పల్లకీసేవ

మహానందీశ్వరస్వామి దంపతులకు పల్లకీ సేవ సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పండితులు, అర్చకులు ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు.

ఓంకారేశ్వరుడికి రుద్రాభిషేకం

మహానంది: ప్రముఖ శైవక్షేత్రమైన ఓంకారం ఆలయంలో కొలువైన శ్రీ గంగా, ఉమా సమేత ఓంకారసిద్ధేశ్వరస్వామి వారికి సోమవారం మాసశివరాత్రిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రపాణిశర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి వివిధ పూజల అనంతరం రుద్రాభిషేకం వైభవంగా చేశారు.

మత్స్యకారుల సమస్య పరిష్కారం



శిల్పా భువనేశ్వరరెడ్డితో మత్స్యకారులు

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి మత్స్యకారుల సమస్యను పరిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణానికి చెందిన తెలుగు పేటకు చెందిన 500 మంది చేపలు పడుతూ జీవిస్తున్నారని చెప్పారు. రెండు నెలలుగా వీరి మధ్య తగాదా ఏర్పడి చేపలు పట్టడం మానివేశారన్నారు. ఇరువర్గాలతో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించారని చెప్పారు. ఇరువర్గాలు ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి చెప్పినట్లు రాజీకావడం జరిగిందన్నారు. వీరు తిరిగి చేపలు పట్టేందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డికి, నియోజకవర్గం కన్వీనర్ శిల్పా భువనేశ్వరరెడ్డికి మత్స్యకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగోడు మండలం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ తిరుపంరెడ్డి, సర్పంచ్ గోపాల్, వెలుగోడు పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఇలియాజ్ ఖాన్, మత్స్యకారులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిష్కరిస్తాం

కొత్తపల్లి: స్పందన కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని ఇన్‌చార్జ్ తహసీల్దార్ పెద్దన్న అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోని సమస్యలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం ద్వారా పరిష్కరించ బడుతున్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎదురుపాడు, గోకవరం గ్రామాల నుంచి వారి భూములు ఆన్‌లైన్‌కు రెండు అర్జీలు, భూమిని సర్వేచేసి కొలతలు తేల్చాలని అర్జీ ఇచ్చారన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



కర్నూలు జిల్లా కలెక్టర్ సృజనతో కేజీబీవీ విద్యార్థినులు

మిడుతూరు: కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో 11వ తేదీ నిర్వహించిన అట్యా-పాత్యా క్రీడల్లో మిడుతూరు కేజీబీవీ విద్యార్థినులు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు ఎస్‌ఓ విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 19-20 వ తేదిల్లో కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించిననున్న ఆట్యా- పాట్యా క్రీడలో రాష్ట్ర స్థాయికి ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయికి భూవనేశ్వరి (తొమ్మిదో తరగతి), కవిత (పదో తరగతి , సంధ్యారాణి (ఇంటర్ ప్రథమ సంవత్సరం) విద్యార్థినులు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను, తర్ఫీదును ఇచ్చిన పీఈటీ సుమలతను ఎస్‌ఓ, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

వీబీఆర్‌కు 10వేల క్యూసెక్కుల నీరు

వెలుగోడు: వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి 10 వేల క్యూసెక్కుల కృష్ణా జలాలు వచ్చి చేరాయి. సోమవారం బానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి లింక్ ఛానల్ మీదుగా 10 వేల క్యూసెక్కులు వచ్చి చేరడంతో ప్రస్తుతం వీబీఆర్‌లో 3.646 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలుగు గంగ అధికారులు తెలిపారు.

కోలుకోలేక మహిళ మృతి

వెలుగోడు: మండల పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన ఈడిగ నాగలక్ష్మమ్మ(56) శనివారం పొలం పనులకు ఆటోలో వెళుతూ ప్రమాదవశాత్తు జారి పడింది. వెంటనే వెలుగోడు ప్రథమ చికిత్స అనంతరం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోలుకోలేక సోమవారం మృతి చెందింది. భర్త లక్ష్మన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాములపాడులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఏపీఎం శ్రీనివాసులు, సెర్ప్ సిబ్బంది

పాములపాడు: స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏపీఎం అనురాధ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆంధ్రప్రదేశ్ వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగులకు 23శాతం వేతనం పెంపుదల చేస్తూ జీఓ నెంబరు 64ను విడుదల చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీఓతో రాష్ట్ర వ్యాప్తంగా 4,569 మంది లబ్ధిపొందారని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు సౌభాగ్య, మనోహర్, నాగమణి, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పగిద్యాల: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయ సిబ్బంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఏపీఎం శ్రీనివాసులు, సీసీలు జంగిలయ్య, యాపిలయ్య, ఉమామహేశ్వరమ్మ, నాగన్న, మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహానంది: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో



పగిద్యాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఏపీఎం, సీసీలు

పనిచేస్తున్న ఉద్యోగులకు మూల వేతనం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుక్కాపురంలోని మహానంది మండల మహిళా సమాఖ్య భవనంలో సోమవారం సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం శ్రీనివాసులు, సీసీలు కిషోర్‌రెడ్డి, లక్ష్మీనరసమ్మ, పార్వతీదేవి తదతరులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

జగనన్న ఆశయాలకు అనుగుణంగా పని చేయాలి



ప్రమాణస్వీకారం చేస్తున్న మద్దూరు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి



80 బన్నూరు చైర్మన్ వై.వెంకటరమణను సన్మానిస్తున్న దృశ్యం

పాములపాడు: రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. సోమవారం మండలంలోని మద్దూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రైతుల మోమున చిరునవ్వు చెదరకుండా ఉండేందుకు సహకార సంఘాల ద్వారా కార్యక్రమాలు చేపట్టేందుకు సీఎం ఆలోచన చేస్తున్నారన్నారు. అనంతరం గడ్డం కృష్ణారెడ్డి చైర్మన్‌గా, డైరెక్టర్లుగా కాటం బాలసుబ్బారెడ్డి, రమణయ్యలు ప్రమాణస్వీకారం చేశారు. వారిని దుశ్శాలువా, పూల మాలలతో సత్కరించారు. తన ఎన్నికకు సహకారమందించిన శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి కృతజ్ఞతలు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో చెలిమిల్ల ఎంపీటీసీ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు చౌడయ్య, నాగరాజు, రమణారెడ్డి, సీఈఓ ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయం

జూపాడుబంగ్లా: బడుగు బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి తెలిపారు. సోమవారం 80బన్నూరు సహకారసొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వై.వెంకటరమణను ఆయన అభినందించారు. రికార్డులో సంతకం చేసి నూతన చైర్మన్‌గా వై.వెంకటరమణ, డైరెక్టర్లుగా షేక్‌ఖాజాహుసేన్, సురేష్ బాధ్యతలు చేపట్టారు. వారిని జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, వైఎస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, తరుణ్‌కుమార్‌రెడ్డి, దొడ్డాసుధాకర్, చెన్నారెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి తదితరులు సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న గౌరుజనార్దన్ రెడ్డి

కొత్తపల్లి: మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న నాగంపల్లి సొసైటీ చైర్మన్‌గా గౌరు జనార్దన్ రెడ్డి, డైరెక్టర్లుగా పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన అచ్చిరెడ్డి, దుద్యాల గ్రామానికి చెందిన చంద్ర మోహన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ప్రత్యేక చొరవతో రెండవసారి నాగంపల్లి సొసైటీ చైర్మన్‌గా సేవలందిచే అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ సోముల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కుసుమలత, పార్టీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కష్టకాన్పును సులభంగా చేసిన 108 సిబ్బంది

జూపాడుబంగ్లా: గర్భిణికి కష్టమైన కాన్పును కూడా 108 సిబ్బంది సుఖప్రసవం చేశారు. కొత్తపల్లి మండలం లోని శివపురం గ్రామానికి చెందిన మార్కు, మాణిక్యమ్మ దంపతుల కుమార్తె అయ్యమ్మ. ఈమెకు స్వగ్రామంలోనే వివాహం చేశారు. మిద్దె అయ్యమ్మ మూడో పర్యాయం గర్భవతి కావడంతో ప్రసవం నిమిత్తం తల్లిదండ్రులు సోమవారం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి కాన్పుకష్టం ఉందని వెంటనే కర్నూలుకు తరలించాలని సూచించారు. 108లో రాత్రి 9.00గంటలకు తర లిస్తుండగా మార్గ మధ్యలో జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామం వద్దకు చేరుకోగానే 9.30గంటల ప్రాంతంలో అయ్యమ్మకు పురుటినొప్పులు అధికమయ్యాయి. దీంతో 108 ఈఎంటీ సిబ్బంది నాగన్న, బాలఏసు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి అయ్యమ్మకు కష్టమైన కాన్పును సుఖప్రసవం చేసి



జన్మించిన ఆడబిడ్డను బాధితురాలి తల్లికి అప్పగిస్తున్న 108 సిబ్బంది

పండండి ఆడబిడ్డను ఆమె చేతిలో పెట్టడంతో బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. తమ బిడ్డ కాన్పుకావడం కష్టమైనా 108 సిబ్బంది సుఖప్రసవం చేయటంతో వారికి చేతులు లెత్తి దండంపెట్టి ప్రశంసించారు. అయ్యమ్మకు ఇప్పటికే అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. 108 పైలెట్లు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడు ఉన్నారు.

అమరవీరులను గుర్తుంచుకోవాలి

కొత్తపల్లి: దేశం కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన ప్రతి అమర వీరుడిని గుర్తుంచుకోవాలని ఎంపీడీఓ మేరి సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రమఠం, శివపురం, కొక్కెరంచ, గుమ్మడాపురం, ముసలిమడుగు, గోకవరం గ్రామాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలు, బహిరంగ ప్రదేశాలవద్ద మొక్కలు నాటారు. అదేవిధంగా స్వాతంత్ర సమర యోధులు, ఆర్మీ అమర వీరులను గుర్తుంచుకునేలా వారి పేర్లతోకూడిన శిలాఫలాకాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ రేష్మ, ఎంఈఓ శ్రీరాములు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

నందికొట్కూరు రూరల్: సమాజంలో పౌరులందరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని ఏపీఓ అలివేలు మంగమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొణిదేల, బ్రాహ్మకొట్కూరు, శాతనకోట, కోళ్లబావాపురం గ్రామాలలో నాదేశం - నాభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో అమరవీరులు త్యాగాలు చేశారని వారందరి త్యాగాలకు గుర్తుగా నేడు ఈ కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో శిలాఫలకాలను ఏర్పాటు చేసి మొక్కలను నాటి విద్యార్థులు, గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



శివపురం జెడ్పీహెచ్ పాఠశాల వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

పండుగ వాతావరణంలో 'నా భూమి.. నాదేశం'

పగిడ్యాల: ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని నెహ్రూనగర్ గ్రామ సచివాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన నా భూమి.. నా దేశం కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన వేడుక ఘనంగా నిర్వహించారు. సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తహసీల్దార్ భారతి ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, ఏపీఓ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శి వీరన్నయాదవ్, మల్లికార్జున, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్స్, వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ పాలూరు వెంకటేశ్వర్లు, పులేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో మట్టితో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

ప్రతి వ్యక్తి దేశభక్తిని కలిగి ఉండాలి

జూపాడుబంగ్లా: ప్రతి వ్యక్తి దేశభక్తిని కలిగి ఉండాలని ఎంపీపీ సువర్ణమ్మ, సర్పంచు బాలస్వామి, ఏపీఓ గౌరీబాయి తెలిపారు. సోమవారం జూపాడు బంగ్లా మోడల్ పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోమత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం అమరులైన వారి పేర్లు, చిత్రపటాలతో కూడిన శిలాఫలకాలు ఏర్పాటుచేసి వారికి గౌరవ వందనం సమర్పించారు.

పాములపాడు: దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల సేవలు మరువలేనివని ఎంపీడీఓ గోపీకృష్ణ అన్నారు. సోమవారం నా భూమి- నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపెంట గ్రామంలో ఎంపీడీఓ, బానకచెర్ల గ్రామంలో ఏపీడీ అన్వరాబేగం, సర్పంచు ఆవుల జయసుధ, మద్దూరు గ్రామంలో సర్పంచు అఖ్తరున్నిసా అమర వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మట్టిమిద్దె కూలి వ్యక్తి మృతి

మహానంది: మధ్యాహ్నం అందరితో కలిసి భోజనం చేశాడు. కుటుంబ సభ్యులతో కలిసి మాటామంతి కలిపి కాసేపు నిద్రిస్తానని వెళ్లి పడుకున్నాడు. అంతలోనే మట్టిమిద్దె కూలిపడటంతో కునుకు తీస్తున్న ఖాజాహుసేన్(63) మృతి చెందిన ఘటన బండిఆత్మకూరు మండలం ఏ.కోడూరు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె ఉసేన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బండిఆత్మకూరు ఎస్‌ఐ మల్లికార్జున తెలిపారు.

భర్త వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య

మహానంది: భర్త వేధింపులు తాళలేక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బండిఆత్మకూరు మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు. బండిఆత్మకూరుకు చెందిన ఎల్లయ్యకు కర్నూలు జిల్లా తాండ్రపాడుకు చెందిన యశోధ(32)తో గత 14ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే ఎల్లయ్య అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తుండటంతో యశోధ మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి కురువ మారెన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

మహానంది: ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయిన కారు.. బైకు ఢీకొట్టి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన సోమ వారం మసీదుపురం మెట్ట వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి.

ఇరుకుటుంబాల ఘర్షణ.. కేసు నమోదు

శ్రీశైలంప్రాజెక్ట్ : లింగాలగట్టు గ్రామంలో ఇరుకుటుంబాల మధ్య జరిగిన చిన్న పాటి ఘర్షణ పోలీసు కేసుల వరకు వెళ్లింది. టూ టౌన్ ఎస్‌ఐ గంగయ్యయాదవ్ తెలిపిన వివరాల మేరకు సున్నిపెంట మజరా గ్రామమైన లింగాలగట్టు గ్రామంలో ఇంటి బాత్రూమ్ కట్టుకునే విషయంలో ఇంటి యజమాని శ్రీను, పక్కింటి నరసింహులు గురువారం ఘర్షణ పడ్డారు. గ్రామపెద్దలు కొండబాబు, జగ్గారావు, సత్యనారాయణ, నాగరాజు ఇరువునికి నచ్చజెప్పే ప్రయత్నంలో వాదోపవాదాలు జరిగాయి. నరసింహులు భార్య లక్ష్మి ఆదివారం దిశ యాప్‌కు ఫిర్యాదు చేయడంతో టూ టౌన్ పోలీసులు సోమవారం ఘటనా స్థలానికిచేరుకుని వాగ్వాదం చేసుకున్న అందరినీ పోలీస్ ఔట్‌పోస్టుకు తీసుకువచ్చారు. నరసింహులు, నరసింహులు భార్య లక్ష్మి, ఆయన కూతురు, పక్క ఇంట్లో నివసిస్తున్న శ్రీను, గ్రామ పెద్దలు కొండబాబు, సత్యనారాయణ, జగ్గారావు, నాగరాజులపై 323, 506, 509 రెడ్‌విత్ 34 సెక్షన్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.